తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
24 ఏప్రిల్ 2025



# కాశ్మీర్ ఉగ్రదాడిలో మృతులకు సంతాపంగా
# కొవ్వొత్తుల ర్యాలీ



**రాజేంద్రనగర్, ఏప్రిల్23(జనంసాక్షి)**
మంగళవారం జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు, అల్కాపూరి, కోకాపేట కూడలిలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మేరు జితేందర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి,బుద్దోలు శ్రీరాములు ఎర్వుల కుమార్, లక్ష్మి శ్రీ, తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

బిజెపి ఆధ్వర్యంలో.. : ఆరాంఘర్ చౌరస్తాలో అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ ఆధ్వర్యంలో ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో ప్రగడ సానుభూతి తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్యకర్తలతో కలిసి పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మణికొండ బిజెపి అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మృతిచెందిన 28 మంది మృతులకు బిజెపి కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రదాడి పిరికిపంద చర్య అని, భారతీయులు ఇలాంటి దాడులకు భయపడబోమని మరికొన్ని రోజుల్లోనే ఉగ్ర ముఖాలపై భారత్ ప్రతి కార్య చరిత్ర తీసుకొని తీరుతుందని, డాన్ డాన్ పాకిస్తాన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు శ్వేతా రవికాంత్ రెడ్డి, వందన, నాయకులు బీరప్ప, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

నార్సింగ్ మున్సిపాలిటీలో...
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన మృతులకు అర్పించారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ కొకపేట్ గ్రామంలో ర్యాలీగా బయలుదేరి డాన్ డాన్ పాకిస్తాన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ కోట వేణు గౌడ్, తలారి మల్లేష్ ముదిరాజ్ నివాళు లర్పించారు.మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేత వసుధ యాదవ్, నార్సింగ్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు, మాజీ కౌన్సిలర్లు శివారెడ్డి, ఏ. దుర్గేష్ యాదవ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రభుత్వ విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధమ ప్రాధాన్యం : పిఏసి చైర్మన్ అరికపూడి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని, నిరుపేద వర్గాల అభ్యున్నతి కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం జరుగు తుందని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు కొండాపూర్ డివిజన్ పరిధి గచ్చిబౌలి లోగల ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఆవరణలో 2 కోట్ల రూపాయల కార్పొరేట్ సామాజిక బాధ్యతా నిధులతో నిర్మించ తలపెట్టిన నూతన పాఠశాల భవనానికి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ లు హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులతో కలిసి బుధవారం ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ పరిధి గచ్చిబౌలి లోగల ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్ నిధులతో నూతనంగా చేపట్టబోయే నూతన పాఠశాల భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, విద్యార్థుల సౌకర్యార్థం నూతన పాఠశాల భవనం నిర్మాణం ను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అరికపూడి సూచించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని, సకల హంగులతో, కొత్త సొగసును సంతరించుకునేలా భవనాన్ని తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చూడము చ్చటైన తరగతి గదులు, డ్యూయల్ డెస్కులు, విద్యుత్తు వెలుగులు, పరిశుభ్రమైన టాయిలెట్లు,స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్‌లు, వంటగదులు, భోజనశాలలు, వాకింగ్ ట్రాక్‌లు, చుట్టూ ప్రహరీలు.. ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడమే ఇప్పుడు అధికారుల ముందున్న లక్ష్యమన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలు అసలు సిసలు సరస్వతీ నిలయాలుగా రూపుదిద్దుకుంటున్నాయని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల వసతులతో ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతు న్నారని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నార న్నారు. ఇప్పటికే చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కలిపించడం జరిగిందని, మిగతా పాఠశాలలను దశల వారిగా పూర్తిచేసి శేరిలింగంపల్లిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆరెక పూడి గాంధీ భరోసాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బుడుగు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి పటేల్, నరసింహ సాగర్, బసవరాజు, లక్ష్మి బాయి, తిరుపతి యాదవ్, స్వామి సాగర్, వెంకటి, షణ్ముఖ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ఆర్ పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు, బట్టల పంపిణీ పేదలకు అన్నదానం

- ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు టి. కాలేషా



**జవహర్ నగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కేఎల్ఆర్ 69వ జన్మదినాన్ని పురస్కరించుకుని జవహర్ నగర్ లో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు టి. కాలేషా, ఆయన సతీమణి షర్మిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సుక్కమ్మ బస్తీలోని తమ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యవసర సరుకులు, ఉచిత బట్టలు పంపిణీ చేశారు. కేక్‌కట్ చేసి, కేఎల్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. హాజరైన మహిళలు, వృద్ధులు కేఎల్ఆర్‌కు ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని దీవనలు తెలిపారు. ఈ సందర్భంగా టి.కాలేష మాట్లాడుతూ, "కష్టపడే వాడికే తినే హక్కు ఉంది" అనే కేఎల్ఆర్ భావజాలానికి తన కుటుంబం అభిమానిగా మారిందని, ప్రతి ఏడాది ఆయన పుట్టినరోజును ఇలా ప్రజల మధ్యే జరుపుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. కేఎల్ఆర్ రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమంలో షేక్ ముర్తుజా హైదర్, షేక్ అజ్మతుల్ హైదర్, నూరులైన్ ఫాతిమా పాల్గొన్నారు.

## పర్యాటకుల భద్రత కోసం సమగ్ర వ్యూహం రూపొందించాలి

- ఉగ్రదాడిని ఖండించిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం ప్రాంతంలో మంగళవారం జరిగిన దారుణమైన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు, ముఖ్యంగా పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పచ్చని ప్రకృతి అందాల మధ్య ఉన్న బైసారన్ మైదానంలో ఈ దాడి జరిగింది, ఇది 2019 పుల్వామా దాడి తర్వాత అత్యంత ఘోరమైన ఘటనగా నిలిచింది. "మినీ స్విట్జర్లాండ్"గా ప్రసిద్ధి పొందిన బైసారన్, నడక లేదా పానీ ప్రయాణం ద్వారా మాత్రమే చేరగలగే ప్రాంతం. మంగళవారం ఉదయం పర్యాటకులు అక్కడ సందర్శనకు వచ్చిన సమయంలో ఉగ్రవాదులు దాడిచేసి ఆ ప్రాంతాన్ని విషాదభూమిగా మార్చారు. ఈ దుర్ఘటనపై స్పందించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ అమానవీయ చర్యను తీవ్రంగా ఆక్షేపించారు. ఈ తరహా ఘటనలను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని డిప్యూటీ మేయర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సున్నిత ప్రాంతాలలో పౌరుల, పర్యాటకుల భద్రత కోసం సమగ్రమైన వ్యూహం రూపొందించి అమలు చేయడం అత్యవసరమని అన్నారు. ఈ ఘటన అమాయకుల ప్రాణాలు బలిగొనడమే కాకుండా పర్యాటకుల భద్రతపై అనేక ప్రశ్నలు లేవనెత్తింది. మన దేశం ఈ బాధాకరమైన ఘటనపై తల్లడిల్లుతూ, బాధితులకు న్యాయం సాధించేందుకు ఏకతాటిపై నిలిచింది. దేశం ఈ దుర్ఘటనలో కన్నుమూసిన వారికి నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని డిప్యూటీ మేయర్ కోరారు.

## రామంతపూర్లో ఎయిడ్స్ రోగులకూ హోమియో వైద్యం




**ఉప్పల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రామంతపూర్ హోమియో వైద్యశాలను 1963లో ఏర్పాటు చేయగా 2001లో జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. ప్రస్తుతం అద్భుతమైన వైద్య సేవలు కొనసాగుతున్నాయని ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజు తెలిపారు. హెచ్ఐవి - ఎయిడ్స్ రోగులకు కూడా హోమియోపతి వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఏకైక హోమియోపతి ప్రభుత్వ ఆసుపత్రి కాగా.. రాష్ట్ర నలుమూలల నుంచి పేషెంట్లు వస్తుంటారన్నారు.

## ప్రైవేటు బడికి దీటుగా ప్రభుత్వ బడి



**బషీరాబాద్,ఏప్రిల్ 23(జనంసాక్షి):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రైవేటు బడికి దీటుగా ప్రభుత్వ బడిలో అత్యధిక 371 విద్యార్థిలు ఉన్నారని తెలుగు, బయోసైన్స్ బోధించే పాఠ్యాంశాలకు ఉపాధ్యాయులు లేక విద్యార్థినిలు అవస్థలు ఎదుర్కొన్నారని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ నేటి నుండి సెలవులు కావడంతో పాఠశాల సెలవుల తర్వాత తెలుగు, బయోసైన్స్ పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు ఉండాలని విద్యార్థిని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు హిర్యా నాయక్ మాట్లాడుతూ గత అకాడమీకి ఇతర పాఠశాల ఉపాధ్యాయుల చేత తెలుగు, బయోసైన్స్ పాఠంశాన్ని బోధించడం జరిగిందని,పాఠశాల సెలవుల తర్వాత తెలుగు, బయోసైన్స్ బోధించే ఉపాధ్యాయులు కావాలని, కాబట్టి పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని తల్లితండ్రుల సమావేశం నిర్వహించినప్పుడు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు హాజరుకావాలని,విద్యార్థిని ప్రోగ్రెస్ రిపోర్ట్ తల్లిదండ్రుల చేతులు మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణి,కవిత,విజయలక్ష్మి, స్వరూప,లక్ష్మీబాయి,అంజుమ్ కాంతం,మాణిక్,జమున, తిరుపతిరెడ్డి, నాగజ్యోతి, తులసి,సునీత,గంగయ్య, మణికుమార్,భాగ్యమ్మ, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనంకు మరో అరుదైన ఘనత



**ఓయూ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ప్రతిష్టాత్మక ఓయూ ఆర్ట్స్ కళాశాల భవనం మరో అరుదైన ఘనత సాధించింది. దేశంలోని ప్రసిద్ధ ట్రేడ్ మార్గ భవనాల జాబితాలో చోటు దక్కించుకుని మరో మైలురాయిని అధిగమించింది. ముంబై తాజ్ హోటల్, స్టాక్ ఎక్స్ఛేంజ్ తరువాత ట్రేడ్ మార్క్ కలిగిన మూడో కట్టడంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల భవనం నిలిచింది. ఈ మేరకు ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ ధృవపత్రాన్ని ఓయూ పూర్వ విద్యార్థి సుభజిత్ సాహా ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరంకు అందించారు.

## పహల్గాంలోని యాత్రికులపై కాల్పుల ఘటనపై ఆవేదన వ్యక్తం

- కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్



**శంషాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** జమ్మూకశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటన పై నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే మట్టు పెట్టాలన్నారు. దాడికి పాల్పడ్డ తీవ్రవాదులను బహిరంగ ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశం ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరు, ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన యాత్రికులకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబాలకు ఆ భగవంతుడు అండగా ఉండాలి అన్నారు.

## ట్రాక్టర్ టైర్ కింద పడి డ్రైవర్ మృతి

**షాబాద్, ఏప్రిల్ 23(జనంసాక్షి):** తాను నడుపుతున్న ట్రాక్టర్ టైరు కిందపడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ నందు చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి మృతుని భార్య మలగల్ల బాలమని ఇచ్చిన సమాచారం మేరకు మలగల్ల రాజు (34) షాబాద్ కు చెందిన వడ్డే కుమార్ ట్రాక్టర్ పై డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడని రోజు మాదిరిగానే ట్రాక్టర్ ను ఐతాబాద్ నుండి నాగరగూడవైపు వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ ముందు టైరు డెక్స్ విరిగిపోవడంతో అదుపుతప్పి క్రింద పడ్డ తనపై ట్రాక్టర్ వేగంగా వెళ్లడంతో బలమైన గాయాలతో మృతి చెందాడని తెలుపగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపారు.



## అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి జారీ చేసిన 21 జీవోను సవరించాలి



**ఓయూ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో చేపట్టబోయే ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి జారీ చేసిన జీవో నెంబర్ 21ని సవరించాలని తెలంగాణ డాక్టొరేట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. యూజీసీ-2018 గైడ్‌లైన్స్‌ను అమలు చేయాలని కోరారు. 30 మార్కులకు పెంచాలని కోరారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, గైడ్ లైన్స్ కమిటీ సభ్యులు మొలుగారం కుమార్ కి టీజీడీఏ అధ్యక్షులు డాక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

## విలేఖరిని బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నేతపై ఫిర్యాదు

- మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన మేడిపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు



**బోడుప్పల్ (జనంసాక్షి):** విధి నిర్వహణలో ఉన్న విలేఖరిని ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నేత దానగాళ్ల యాదగిరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో బాధిత జర్నలిస్టుతో కలిసి మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న అంశంపై తాను ఫోటోలు తీస్తుండాగ భూకబ్జా దారుడైన కాంగ్రెస్ నేత దానగళ్ల యాదగిరి అనే బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేత ఫోన్‌లో ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వాపోయాడు. అతను ఫోన్‌లో మాట్లాడిన బూతుల ఆడియో రికార్డులను పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు కల్మూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులను బూతులు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలి



**ఓయూ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** కర్రెగుట్టలో మోహరించిన పోలీసు బలగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించు కోవాలని మంగళవారం పౌర హక్కుల సంఘం నేత ప్రొ. గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మావోయిస్టులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న బూటకపు ఎన్ కౌంటర్లను అయన తీవ్రం గా ఖండించారు. ఈ సందర్భంగా ప్రొ.గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ అమిత్‌షా ఆపరేషన్‌లో భాగంగానే ఊసురు, కర్రెగుట్టలో కేంద్ర బల గాలు చుట్టుముట్టాయని అన్నారు.

## ఐ.పి.ఇ ఫలితాల్లో అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అదుర్స్

**హైదరాబాద్ 23 (జనంసాక్షి):** తెలంగాణ ఏప్రిల్ 21, 2025 అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ 2025 ఐ.పి.ఇ ఫలితాల్లో తన అద్భుత విజయాన్ని గర్వంతో ప్రకటించింది. వాణిజ్య విద్యలో అత్యుత్తమతకు సంస్థ చూపుతున్న అంకితభావం మరోసారి రుజువైంది. వివిధ బ్రాంచ్‌ల నుండి అద్భుత ఫలితాలు సాధించి విద్యార్థులు ప్రతిభను చాటారు. సికింద్రాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ బ్రాంచ్‌లో నిర్వహిం చిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో, సంస్థ ఛైర్మన్ డా. అవినాష్ బ్రహ్మదేవర మరియు 11 బ్రాంచ్‌ల ప్రిన్సిపల్స్ ఉత్సా హంగా ఈ గర్వకారణ క్షణాన్ని పంచుకున్నారు. ము ఖ్యంగా, డి. నిషికా రెడ్డి, కె. సాయి చరణ్ తేజ్ మరి యు పి. అక్షయలు MEC 1st Year ఫలితాల్లో 496/ 5000 మార్కులతో రాష్ట్రంలో మొదటి స్థానం సాధిం చారు. ఐ.పి.ఇ ఫలితాల చరిత్రలో తొలిసారిగా మా ఇద్దరు విద్యార్థులు టి. పూజిత నాయుడు మరియు పి. నిత్య సంతోషినిలు MEC 2nd Yearలో 990/ 1000 మార్కులు సాధించగా, కెవిన్ జోసెఫ్ గారు CEC 2nd Yearలో 988/1000 మార్కులతో అద్భుత ప్రదర్శన చూ పారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మ న్ డా. అవినాష్ బ్రహ్మదేవర మా ట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో టాప్ 5 ర్యాంకులు సాధించిన 85ం మంది విద్యార్థుల ప్రతిభపై గర్వంగా ఉంది అన్నారు. ఈ గొప్ప విజయానికి గు ర్తింపుగా కాలేజ్ మొత్తం రూ. 25 లక్షల స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. రాష్ట్ర టాపర్లు ప్రతి ఒక్కరూ రూ. 10,000 నుండి రూ.50,000 వరకు స్కాలర్‌షిప్ చెక్కులను ఆనందంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం లో డా. అవినాష్ బ్రహ్మదేవర, విజయాన్ని సాధించేం దుకు వ్యూహాత్మక ప్రణాళిక మరియు పట్టుదల ఎంత ముఖ్యమో తెలియజేశారు. విద్యార్థుల విజయానికి శు భాకాంక్షలు తెలియజేసి, వారి తల్లిదండ్రులకు తమ మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ 25ం వాణిజ్య రంగాల్లో కెరీర్ అవకాశా లను అందిస్తూ, వాణిజ్య విద్యలో తనకంటూ ఓ గుర్తి ంపును సొంతం చేసుకుంది. 10 ఏళ్ల విద్యా ప్రతిభ తో, 750ం మంది అధ్యాపకులు, 11 బ్రాంచ్‌లతో 20,000 పైగా విద్యార్థులతో తెలంగాణాలో వాణిజ్య విద్యకు ప్రథమ గమ్యస్థానంగా అవినాష్ కాలేజ్ నిలిచింది. ఇదే మార్గంగా కొనసాగుతుంది.




## నిరుద్యోగులు జాబ్ మేళాలో అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

- జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం



కందికట్ల సిద్దిరెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిది లోని శాతంరాయిలోని రాజమహల్ ఫంక్షన్ హాల్లో కందకట్ల సిద్ది రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరుద్యోగుల కోసం జాబ్ మేళాను నిర్వహిం చారు. జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు జాబ్ మేళాలో 5000 మంది నిరుద్యోగులకు ప్రైవేటు కంపెనీలలో జీఎంఆర్, ఇన్ఫోసిస్, ఐటీ, హెూటల్ మేనేజ్మెంట్ పలు కంపెనీలలో అవకాశాలు లభించా యి. హైదరాబాద్ రంగారెడ్డి చుట్టుముట్టు నిరుద్యోగులు ఈ అవకాశా న్ని వినియోగించుకున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకుడు కందికట్ల సిద్దిరెడ్డితో కలిసి నియామ క పత్రాలను అందించారు. అనంతరం జాబ్‌మేళా అప్‌ను ఆవిష్కరిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించే విధంగా ఇలాంటి జాబ్ మేళాతో ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాల దొరకగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వారికి సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇలాంటి ప్లాట్ఫారం ద్వారా నిరుద్యోగులకు అవకాశం కల్పించిన సిద్ది రెడ్డికి మనస్ఫూర్తిగా అభినందించారు. ఇలాంటి జాబ్ మేళాలను మరె న్నో నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు. నిరుద్యోగులు ఈ సదా అవకాశాన్ని ఇలాంటి జాబ్‌మేళా ప్లాట్ఫారం వినియోగించుకోవా లని నిరుద్యోగలు తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని సిద్దిరెడ్డి నిరుద్యోగులను కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, పలు కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## భూ వివాదాలు తలెత్తకుండా భూభారతి చట్టం




నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్ ఏప్రిల్ 23(జనంసాక్షి):** ప్రజ ల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్ర భుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభార తి (ఆర్వోఆర్) చట్టం నిలుస్తుందని జిల్లా కలె క్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం భైంసా మండలంలోని వానల్ పాడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగా హన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణను సమర్థవంతంగా చేయడం సాధ్యమవుతుంద ని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉండేలా ఈ చట్టం రూపొందిం చబడిందని అన్నారు. గ్రామ రెవెన్యూ అధికా రులను నియమించడం ద్వారా భూసమస్యల పరిష్కారానికి వారు ప్రత్యక్షంగా బాధ్యత వహించనున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని రూపొందించేందుకు అనేక రాష్ట్రాల భూ చట్టాలను విశ్లేషించి,నిపుణులు, రెవెన్యూ అధికారులు దీని రూపకల్పనలో భాగస్వాము లైనట్లు వెల్లడించారు.గతంలో భూ సమస్యల కారణంగా చాలా మంది ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చిందని, భూభారతితో అ లాంటి సమస్యలు తలెత్తే అవకాశం లేదని అన్నారు. సాదాబైనమా ప్రక్రియను తిరిగి అమలులోకి తీసుకురానున్నామని, భూ కమ తాలకు భూధార్ కార్డుల పంపిణీ,భూముల మ్యాపింగ్ సదుపాయాలు భూభారతి ద్వారా లభించనున్నట్లు వివరించారు. సమస్యల పరి ష్కారానికి అధికారులకు నిర్దిష్ట గడువు విధిం చామని తెలిపారు. అనంతరం రైతులు, ప్రజ లు సదస్సులో తమ సమస్యలపై అభిప్రాయా లను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆనంద్ రావు పటేల్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో సుధా కర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి : గాంధీ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 23(జనంసాక్షి):** బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ధీన బంధుకాలనీలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీరోడ్ల నిర్మాణం పనులకు బుధవారం ఆయన ముఖ్యఅతి థిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. నియోజక వర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిచేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నా రు. బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు గాంధీ చెప్పా రు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాలనీ అధ్యక్షుడు ఎం.మహేం దర్ నాయక్, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, వెంకటేశ్వరశెట్టి, దత్తులూరి అశోక్, వార్డ్ మెంబర్ వెంకటయ్య, మహేష్, ఇబ్రహీం, సత్తిరెడ్డి, అనిల్, లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాటేదాన్ ఇండస్ట్రీ ఐలా కార్మికుల సమస్యలపై సిఐటియు ధర్నా

**రాజేంద్రనగర్, ఏప్రిల్23(జనంసాక్షి):** కాటేదాన్ ఇండస్ట్రీ ఐలా కార్మికుల సమస్యలు పరిష్కరించా లని సిఐటియు ఆధ్వర్యంలో కాటేదాన్ ఇండస్ట్రి యల్ కమిషనర్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసనలతో ధర్నా నిర్వహించారు. బుధవా రం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజా ల రుద్రకుమార్ హాజరై మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియాలో అనేక సం.లు పనిచేస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వివరిస్తుందని, శానిటేషన్ ఇండస్ట్రియల్ ఐలా కార్మికులకు గత రెండు నెలల కాలం నుండి వేతనాలు చెల్లించడం లేదు వేతనాలు చెల్లించాలని కాటేదాన్‌లో ఉన్నటు వంటి ఐల కార్యాలయం ముందు ప్లేకార్డ్స్ ప్రదర్శి స్తూ నిరసన వ్యక్తం చేశారు. రెండునెల వేతనం వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం రూ.13 వేలు వేతనం కాకుండా కుషాయిగూడ. నాచారం. చర్ల పల్లి. మౌలాలి ప్రాంతాల్లో చెల్లిస్తున్న రూ. 19600 వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, అమలు పరచమని హామీ ఇచ్చారు.కార్మికులకు నిత్యవసర వస్తువులు సౌకర్యా లు కల్పించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం పదిరోజుల లోపల పరిష్కారం చేయని యెడల టీజీ ఐల తెలంగాణ కార్యాలయం బషీర్బాగ్ చౌరస్తా వద్ద తెలంగాణ కమిషనర్ కార్యాలయాన్నిలో ధర్నా నిర్వహిస్తామని, రేపటినుండి నిధులు బహిష్కరించి మా వేతనాలు చెల్లించి సమస్య పరిష్కారం అయ్యేం తవరకు ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా కన్వీ నర్ పిసికే భాస్కర్,భవన నిర్మాణం కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య. ఆర్ రమేష్. ఐల శానిటేషన్ కాటేదాన్ ఇండస్ట్రియల్ కార్మికులు బా బు, చంద్రకళ, రామచందర్, శైలజ, లక్ష్మమ్మ , ర మ, ఉమావేణు, ప్రమీల,అశోక్ పాల్గొన్నారు.



**మే డే వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

రాజేంద్రనగర్ మండల కాటేదాన్ కేంద్రంలో సిఐ టియు ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్‌ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక కోశాధికారి పిసికే భాస్కర్ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంక టయ్య. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బజ్జలకూర స్వామి, రమేష్, శివ, రాం చందర్, చంద్రకళ, శైలజ, లక్ష్మమ్మ, రమా, ఉమా, వేణు, ప్రమీల, అశోక్, యాదమ్మ, ప్రవీణ్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదు

- బయోమెట్రిక్ వ్యవస్థను రద్దు చేయాలి
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం నరసింహ డిమాండ్
- నూతన కార్యవర్గం నియమాకం

**శంషాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మికులకు తంబు సిస్టం అనేది అనివార్యంగా మారిన తంబు సిస్టంను ఎత్తివేయాలన్నారు. గత రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలో తీసుకున్న కర్తవ్యాలను తీర్మానాలను ఆయన బుధవారం ప్రెస్‌మీట్‌లో తెలియజేశారు.

**మహాసభ చేసిన తీర్మానాలు:**
లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలి. వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి భవన నిర్మాణ కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున పక్క ఇల్లు నిర్మించి ఇవ్వా లి. ముడిసరుకు రేట్లు పెరిగి భవన నిర్మాణాలు ఆగిపోయిన సందర్భంగా కార్మికులకు నష్ట పరిహారం నెలకు 15 రోజుల చొప్పున వేతనాలు చెల్లించాలి. లేబర్ బోర్డు నుండి గాయపడి చనిపోయిన కార్మికులకు 6 లక్షల నుండి పది లక్షలకు ఎక్స్గ్రేషియా పెంచి ఇవ్వాలి. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలలో సేఫ్టీ పరికరాలు అమలు చేయాలి. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలి. 22 తీర్మానాలు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం చేసినట్లు ఎం నరసింహ తెలిపారు. 75 మందితో నూతన కమిటీ. అధ్యక్షునిగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్. కార్యనిర్వాక అధ్యక్షునిగా గన్నారం రమేష్. ప్రధాన కార్య దర్శిగా పల్లా దేవేందర్ రెడ్డినీ



మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర కార్యదర్శిలు కమతం యాదగిరి, మల్లి కార్జున్, శివశంకర్, ఎస్ మల్లేష్, కోశాధికారి నరసింహారెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు నూతన కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

- 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఏఎస్ఓ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో 3 కోట్ల అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్‌రెడ్డి కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.. శ్రీనివాస్ నగర్,భవాని నగర్,మార్కండేయ నగర్,కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి గారు, మహిపాల్ రెడ్డి,కుమార స్వామిలక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య, జిహెచ్ఎంసి అధికారులు డి ఈ బాలకృష్ణ , ఏ ఈ కీర్తి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య



**షాబాద్, ఏప్రిల్ 23(జనంసాక్షి):** అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య మానవత్వానికి మచ్చ అని, మతం పేరు అడిగి అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద మైన చర్యను నిరసిస్తూ కొమరబండ గ్రామ యువత ఏకధాటిగా బుధవారం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రవాదం, మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పఠాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండ దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



## కరపత్రం ఆవిష్కరించిన తల్లిదండ్రులు

**బొంరాస్‌పేట,ఏప్రిల్ 23(జనంసాక్షి):** మండలంలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల కరపత్రాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవిష్కరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ఏర్పుమల్ల పాఠశాల అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అర్హతలు, అనుభవం వాటి వివరాలతో కరపత్రం ఆకట్టుకుంది. పాఠశాల ఫోటోలతో కరపత్రం ఎంతో ఆకర్షణీయంగా తయారు చేశారని గ్రామ పెద్దలు అభినందించారు. పాఠశాల హెచ్ఎం, మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్, అనంతయ్య తదితరులు ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు మించి ఎన్నో సౌకర్యాలు ఎన్నో వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాల ల్లో పిల్లలను చేర్పించి విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విశాలమైన తరగతి గదులు, లైబ్రరీ, సైన్స్ పరికరాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపయోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసిన కరపత్రాన్ని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సర్దార్, కిషన్, ప్రశాంత్, జ్యోతి, కుమార్, పద్మా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బోడుప్పల్ (జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజ్‌గిర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ .జన్మదిన వేడుకలకు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి లు హాజరై దర్గా దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాకర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఇంకా మంచి మంచి పదవులు అధిరోహించాలని కోరారు. దయాకర్ రెడ్డి అబిమానులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి అమానుషం

- తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి
- పహిల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన
- కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి



**తలకొండపల్లి ఏప్రిల్ 23(జనంసాక్షి):** పహిల్గాం ఘటనలో ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ..ఉగ్రవాదుల దాడి ఘటనను అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు డోకూరు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని పేర్కొన్నారు.మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని పేర్కొన్నారు.మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్‌కు ఉండాలని అన్నారు.ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు.ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా చంపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి కులం మతం లేదని భారతీయులను చంపడమే లక్ష్యంగా వాళ్ళు వచ్చినట్టు కనిపిస్తుందని దేశంలోకి అడుగుపెట్టి అమాయకులను అత్యంత పాషవికంగా చంపిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని డోకూరు ప్రభాకర్ రెడ్డి కోరారు.భారతదేశంలో ఆర్మీ వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ ఘటనలో గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంఈసి ఫలితాలలో సత్తాచాటిన మాస్టర్ మైండ్స్

- 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్
- మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు



G. KOUSHIK GOUD
HT NO. 2560206484 SR INTER 987



K. GAYATHRI VARDHINI
HT NO. 2558145766 JR INTER 495



B. GOURISH
HT NO. 2561126112 JR INTER 495

**కూకట్ పల్లి, ఏప్రిల్ 23(జనంసాక్షి):** ఇంటర్మీడియట్ ఎం ఇ సి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎన్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## మురుగుకు చెక్‌పెట్టే ప్రయత్నం

**సీవర్ క్రోక్ పనితీరును పరిశీలించిన కమిషనర్లు**



**హైదరాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** మురుగు నీటి పైపు లైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించే సీవర్ క్రోక్ రోబోటిక్ పరికరం పనితీరును హైడ్రా, జీహెచ్ ఎంసీ కమిషనర్లు శ్రీ ఏవీ రంగనాథ్‌గారు, ఇలంబర్తి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోబోటిక్, వాటర్-జెట్ శక్తితో నడిచే ఈ పరికరం సిల్ట్‌ను తొలగించే విధానాన్ని గమనించారు. సచివాలయం ముందు ఉన్న డ్రైన్లలో ప్రయోగాత్మకంగా పరీక్షించారు. మ్యాన్‌హోల్‌లో మనుషులు దిగాల్సిన పని లేకుండా చెత్తను తొలగించే తీరును పరిశీలించారు. మురుగు ముప్పున్న ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని అక్కడ ఈ విధానాన్ని అమలు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. మురుగునీటి లైన్‌లను శుభ్రం చేయడానికి సీవర్ క్రోక్‌ను గతంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ వినియోగించిన విషయాన్ని అజంతా టెక్నో సొల్యూషన్స్ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ జర్మయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవం



**హయత్‌నగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా కళాశాలలో కళాశాల గ్రంథాలయ సమాచార కేంద్రం, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ను "వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే" పై నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరైనారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులను, రచయితలను, ప్రోత్సహించేందుకు యునెస్కో వారు ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వరల్డ్ బుక్ డే 2025 థీమ్ "రీడ్ యువర్ వే" అనే నినాదంతో ప్రపంచ పుస్తక దినోత్సవం జరుపుతూ, ప్రపంచ పాఠకులను, రచయితలను ప్రోత్సహిస్తూ, ఈ అంతర్జాతీయ కాంపిటీషన్లో వివిధ దేశాల ఔత్సాహికులు పాల్గొని వారికి వెంటనే ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్ వారి ఇమెయిల్ ఈ-మెయిల్ ద్వారా జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు అంతర్జాతీయ క్విజ్ కాంపిటీషన్‌కి సంబంధించిన బ్రోచర్‌ను అధ్యాపకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, యుజిసి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ మధు , స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, ఎన్ నరసింహ, డాక్టర్ మక్ల , యాదగిరి రెడ్డి, యాదగిరి, అవేస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండలంలో
# కలెక్టర్,అదనపు కలెక్టర్ పర్యటన

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్
- ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**బొంరాస్ పేట,ఏప్రిల్ 23 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమంత్ కుమార్, ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనకు కలెక్టర్ లింగ్యా నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల నుండి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం దుద్యాల మండలం గౌరారం గ్రామంలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఆయన వెంట డిఎస్ఓ మోహన్ బాబు,డిఎం మోహన్ కృష్ణ,డిప్యూటీ తహసిల్దార్ గణపతి తదితరులు పాల్గొన్నారు.







## భూభారతిపై
## అవగాహన సదస్సు హాజరైన జిల్లా కలెక్టర్




**బొంరాస్ పేట, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం భూభారతి కొత్త ఆర్ఓఅర చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజలు,రైతుల సమస్యల పరిష్కారం అయ్యేలా భూభారతి పోర్టల్ రూపొందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, తహశీల్దార్ పద్మావతి,ఎంపీడీవో వెంకన్ గౌడ్, మండల వ్యవసాయ అధికారిని తులసి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో భాజపా నాయకుల కొవ్వొత్తి ర్యాలీ



**చేవెళ్ల, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** చేవెళ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో... మంగళవారం జరిగిన పహల్గాం దాడి ఘటనకు నిరసనగా కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ టెర్రరిస్టులు నశించాలని నినాదాలతో చేవెళ్ల నగరం దద్దరిల్లింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...త్వరలో భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు మరియు టెర్రరిస్టులకు బుద్ధి చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండలశాఖ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలి

- పహిల్గాం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి
- ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ్మా



**కడ్తాల్ ఏప్రిల్ 23(జనంసాక్షి):** దేశంలో ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో తుదముట్టించాలనీ ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంప డం హేయమైన చర్య అని అన్నారు.దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారని గీత నరసింహ్మా పేర్కొన్నారు.అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నిఘా వ్యవస్థ నిద్రవస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రాన్నిదని పేర్కొన్నారు.సంఘటనలు జరిగినప్పుడు దీనికి రాజకీయాలు రుద్దకుండా వాస్తవ పరిస్థితులను గమనించి ఉగ్రవాదులను అంతమొందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. సంఘటనలు అడ్డుపెట్టుకుని మతాల పేరిట మారణ హెూమం,కులాల పేరిట కుంపటి సరికాదని సూచించారు.దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. దాడికి పాల్పడిన వారిని,కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నార్సింగ్ పోలీస్ స్టేషన్లో అఘోరి విచారణ



**రాజేంద్రనగర్, ఏప్రిల్23(జనంసాక్షి):** చీటింగ్ కేసులో అరెస్ట్ అయిన అఘోరి అలియాస్ శ్రీనివాస్న అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం నర్సింగ్ ఏసిపి రమణ గౌడ్, ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డిల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఘోరి అలియాస్ శ్రీనివాస్ తొమ్మిదిన్నర లక్షలు తీసుకొని మోసం చేసిందని మోకిల పోలీసులు రిమాండ్ కు తరలించారు. చీటింగ్ కేసులో ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో అరెస్టు చేసినప్పుడు తనను ముట్టుకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హంగామా చేసింది. విచారణ నిమిత్తం బుధవారం నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి ఆ తర్వాత మోకిలా పోలీస్‌స్టేషన్లో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, చేవెళ్ల కోర్టులో హాజరుపరిచారు. కోర్టులో అఘోరిపై పోలీసులు నమోదు చేశారు.తన కేసును వాదించే లాయర్ను పెట్టుకునే ఆర్థిక స్థితి తనకు లేదని, నా వాదనను వినిపించుకునేందుకు నాకు కోర్టే లాయర్ను ఏర్పాటు చేయాలని కోరడంతో అందుకు న్యాయమూర్తి అంగీకరించి, కుమార్ అనే లాయర్ను న్యాయ సహాయం కోసం నియమించారు. కోర్టు ఆదేశాల మేరకు మోకిల పోలీసులు అఘోరిని కంది జైలుకు 14 రోజుల రిమైండ్కు తరలించారు.ఈ సందర్భంగా అఘోరి అలియాస్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ చట్టం తన పని తను చేసుకు పోతుందని, పోలీసుల విచారణకు తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపింది. నా భార్య వర్షిణి నాతోనే ఉండాలని పోలీసులు విచారణలో పట్టు పట్టినట్లు తెలిసింది.

## వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల
# తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



మండల విద్యాధికారి ఎన్.హరిలాల్

**బొంరాస్ పేట,ఏప్రిల్ 23(జనంసాక్షీ):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోంరాస్ పేట్ మండల కేంద్రంలో 2024-25 సంవత్సరంలో యందు చివరి పనిదినం సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "మేగా పిటిఎం మీటింగ్" ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మండల విద్యాశాఖాధికారి ఎన్. హరిలాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాఠశాల యందు వార్షికోత్సవంతో పాటు, విద్యావిజ్ఞాన విహారయాత్రలు,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేసిన,మంచి మేరిట్ రావటానికి మా ఉపాధ్యాయ బృందం చాలా కృషి చేసిందని తెలిపారు.అలాగే వేసవి సెలవుల్లో మీరు తల్లి తండ్రులు మీ పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు క్రమశిక్షణ పాటించే విధంగా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఏఏపీసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి కాలనీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా... పిఎసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ ను, అంతర్గతంగా ఉన్న కాలనీలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గం పరిధి మాదాపూర్ డివిజన్ లో 8.32 కోట్ల 20 వేల రూపాయల నిధుల అంచనా వ్యాయామంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల కు బుధవారం ఆయన శంకుస్థాపన గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇందులో భాగంగా ఆదిత్య నగర్, కృష్ణానగర్, సైబర్ విలేజ్, వసంత సిటీ, సంకల్ప్, మాధవ్ నగర్, అయ్యప్ప సోసైటీ, ద్వారకా నగర్, సాయి నగర్, చంద్ర నాయక్ తండ, కావూరి హిల్స్, సాయి సైబర్ హిల్స్, యశోద హాస్పిటల్ నుండి పెట్రోల్ బంక్ వరకు, బుట్ట కన్వెన్షన్ నుండి సిఎన్ తండా వరకు, సర్వే ఆఫ్ ఇండియా, గుట్టల బేగంపేట్ తదితర కాలనీల పరిధిలో 8 కోట్ల 32 లక్షల రూపాయలను వెచ్చించి రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్ది మౌలిక సదుపాయాలను పెంచడానికి నిజాయితీగా ముందుకు సాగుతున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుదీర్ఘకాలం ప్రజా పాలనలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి వీధి, కాలనీ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఇందులో భాగం



గానే ప్రభుత్వ పెద్దల అండదండలతో నియోజకవర్గానికి అదనపు నిధులను తీసుకొచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వందల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను నియోజకవర్గానికి కేటాయింపజేసి అద్భుతమైన అభివృద్ధిని ప్రజలకు కానుకగా అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో కొనసాగాల్సిన అవసరం ఉందని చైర్మన్ అరికెపూడి గాంధీ వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అద్భుత ప్రగతిపదంవైపు మళ్లించే బాధ్యత తను తాను భుజాన వేసుకుని, శేరిలింగంపల్లి నేతల సహకారంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్నానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలో 4.22 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిరక్షణకు స్థాపన**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలో బుధవారం రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నాలుగు కోట్ల 22 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులకు డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని, అయితే మరింత సమృద్ధిగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే రాష్ట్రంలో మరి ఏ రాజకీయ పార్టీ అధికారాన్ని పంచుకోకూడదని అరికపూడి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కార్యకర్త సైనికుడై ముందుకు నడవాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అన్ని రంగాలలో సమర్ధించడంద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షను బలంగా చాటాల్సిన అవసరం ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో పరిధి ప్రతి నిరుపేదకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి



అభ్యున్నతికి పాటుపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, ఇది రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా చైర్మన్ అరికెపూడి అభివర్ణించారు. ఈ క్రమంలో ఒక కోటి 4 లక్షల 70 వేల రూపాయల అంచనా వ్యయంతో హుడా కాలనీలో సిసి రోడ్డు పనులకు, 49 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మదినాగూడలో సిసి రోడ్డు పనులకు, మైత్రి నగర్ ఫేస్-3 కాలనీలో 79.70 లక్షల రూపాయలతో, సాయి నగర్, యూత్ కాలనీ పరిధిలో 86.60 లక్షలతో, కోటి 2 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జామియా మసీదు నుండి డబల్ బెడ్ రూమ్ వరకు, జనప్రియ నగర్ ఫేస్-1, ప్రజైసిటీ కాలనీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన గావించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# పోట్లీ మహారాజ్ ఆలయ అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఎప్రిల్ 23(జనంసాక్షి)** పోట్లీ మహారాజ్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీశ్రీశ్రీ పోట్లీ మహరాజ్ ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో దేవాలయ చైర్మన్‌గా ప్రసాద్ గౌడ్, సభ్యులుగా ఎస్. రాజ్ కుమార్, ఎ.నవీన్‌కుమార్, ఎ. జగన్నాథ్, ఎన్. సిద్దమ్మ, కె. శ్రీనివాస్, ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా కె. అనంత్‌భట్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కలికట్టుగా కృషి చేయాలన్నారు.ఆలయాన్ని అన్నివిధాలు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకేళ్ళాలన్నారు.దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పోట్లీ మహారాజ్ ఆలయ కమిటీ నూతన పాలకమండలి సభ్యులను ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జ్ఞాపికతో శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ కౌన్సిలర్ విజయాదేవి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కాంగ్రెస్ నాయకులు డా. సంపత్ కుమార్, దేవాలయాల చైర్మన్లు పటేల్ కిరణ్ కుమార్. పి. బస్వరాజ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, సోమ శేఖర్, ఈఓ తాడెం నరేందర్, నేతలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## వరంగల్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి





ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఈనెల 27న వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్బంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల భూములు లాక్కొని రోడ్డున వేయడం అన్యాయం



**యాచారం, (జనంసాక్షి):** తెలంగాణ పీపుల్స్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ప్రతి నిధులు నిజ నిర్ధారణ కమిటీ సభ్యులుగా ఫార్మా సిటీ భూపాధిత గ్రామాల్లో పర్యటించి ఇక్కడి పరిస్థితుల్ని తెలుసుకోవడంతో పాటు కోర్టు ఆర్డర్‌కి వ్యతిరేకంగా ఫెన్సింగ్ వేసిన ప్రాంతాలు సందర్శించారు. పాల్గొన్న ప్రొఫెసర్ల నిజనిర్ధారణ బృందం సభ్యులు మాట్లా డారు. ఇంత సుభిక్షమైన ప్రాంతంలో కాలుష్యకారక కంపెనీలు తెస్తామంటూ కంపె నీల పేరుతో ప్రజల్ని రైతులని మోసం చేస్తూ భూములు లాక్కుని వారిని రోడ్డున పడేయటం అన్యాయం అన్నారు. రైతుల హక్కుల్ని హరించివేయడం ఇది ఏ రకంగా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. పటాన్చెరు కాన్సర్ మయం అయ్యిందని ఇక్కడ ఇంత స్వచ్ఛమైన వాతావరణంలో జీవనోపాధి కొనసాగిస్తున్న రైతులు ప్రజల మధ్య కాలుష్య కంపెనీలు కంపెనీలు ఏర్పాటు చేయాలనుకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగ విరుద్ధంగా కోర్టు ఆర్డర్లని దిక్కరిస్తూ భూములకి ఫెన్సింగ్ వేయిస్తున్నారనీ. కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, రవి కన్నెగంటి, డా. వనమాల, మీరా సంఘామిత్ర, ఇతరులతోపాటు ప్రముఖ పర్యావరణవేత్త కవుల సరస్వతి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, బొడ్డు సందీప్ తదితర రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ డిప్యూటీ మేయర్ జన్మదినం

**రాజేంద్రనగర్, ఏప్రిల్23(జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం సాయంత్రం హైదర్ షాకోట్ లో ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజు సధర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు, వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు, మహిళ సంఘాల నాయకురాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొని పూల బోకెలు, అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడమే లక్ష్యం





చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల,ఏప్రిల్ 23(జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడమే లక్ష్యం చేస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో రోడ్డు శుబ్రపరిచే యంత్రం, డోజర్ లు నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయడానికి ప్రణాళిక ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గొనే ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి. మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర సమత. పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచులు గంగి యాదయ్య. టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.